

క్లీన్ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొన్న ఎంటెక్ విద్యార్థులు

జేఎన్‌టీయూలో 'క్లీన్ క్యాంపస్' డ్రైవ్

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం 'క్లీన్ క్యాంపస్' డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, అధ్యాపక సభ్యులు పాల్గొని వారి సంబంధిత విభాగాలను, సమీప పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం డంపింగ్ యార్డుకు తరలించారు. క్యాంపస్‌లోని రీచార్జ్ బావులకు దారి తీసే వాగులు, కాలువల్లో పూడిక తీశారు. శని, ఆదివారాల్లో జేఎన్‌టీయూ కళాశాల వజ్రోత్సవ వేడుకలు జరగనున్నందున ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను సంతరించుకుంది. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ కో ఆర్డినేటర్ సైదానాయక్, అసోసియేట్ కో ఆర్డినేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్ క్లీన్ క్యాంపస్ కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించారు. క్లీన్ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొన్న బీటెక్, ఎంటెక్ విద్యార్థులను వర్సిటీ ఉన్నతాధికారులు అభినందించారు.



యూజీడీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ నర్సింహ

యూజీడీ పనులు ప్రారంభం

కూకట్‌పల్లి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హామీనిచ్చారు. డివిజన్ పరిధిలోని పీవీ ఎన్‌క్లేవ్‌లో రూ.21లక్షల నిధులతో నిర్మించనున్న యూజీడీ పనులను మంగళవారం కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ యాదగిరి, కాలనీవాసులు జగదీశ్, కృష్ణ, రాజు, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

జర్నలిస్ట్ కాలనీకి తాగునీటి పైపులైను వేయాలి

హైదర్‌నగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టు కాలనీకి తాగునీటి పైపులైన్ వేయాలని కాలనీవాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ, సమస్యను ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లి తాగునీటి పైపులైను ఏర్పాటుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో స్థానికులు పోశెట్టిగౌడ్, ప్రకాష్, సాయిలు, ప్రేమ్, మదన్, నారాయణ, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

● బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్

కూకట్‌పల్లి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్ సూచించారు. మంగళవారం నషా ముక్త్‌భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాలానగర్ ఎస్‌హెచ్‌వో నర్సింహారాజు ఆధ్వర్యంలో మాధ్యకద్రవాల నిర్మూలనపై నర్సాపూర్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి, జీడిమెట్ల సీఐ వెంకటేశ్, బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులతో కలిసి విద్యార్థులు, అడ్డాకూలీలు, ఆటో డ్రైవర్లచే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని డీసీపీ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అంతకుముందు విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నో సే డ్రగ్స్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు సరితారెడ్డి, వినోద్, హాజి మియా, ఏఎస్‌ఐ హనుమయ్య పాల్గొన్నారు..



నషా ముక్త్‌భారత్ కార్యక్రమంలో పాల్గొన్న బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీ నరేశ్‌రెడ్డి తదితరులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

కేపీహెచ్‌బీకాలనీ: మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. చందన పిలుపునిచ్చారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్, ఎంపవర్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో మంగళవారం డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బాగా చదువుకునే వారికి సమాజంలో గౌరవం, ప్రభుత్వం నుంచి సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె సూచించారు. అంతకు ముందు ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డా.వేణు, డా.పద్మ, యాంటీ డ్రగ్స్ కన్వీనర్ శ్రావణి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా.ప్రవీణ్‌కుమార్, డా.లక్ష్మయ్య, డా.జలీల్, డా.ఉత్తర, ఉదయ్, గోపాల్, సుధీర్, డా.శ్రీకాంత్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాకేష్‌గౌడ్ తెలిపారు. అయ్యప్ప సొసైటీ, రామరాజు గెస్ట్ హౌస్, సర్వే ఆఫ్ ఇండియా కమ్యూనిటీ హాల్, ఆర్‌ఆర్‌ఆర్ రెస్టారెంట్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధం

కేపీహెచ్‌బీకాలనీ: జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో మంగళవారం సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్ గౌడ్ హాజరై పార్టీ బలోపేతం, కార్యకర్తల సమీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్ కుమార్, వీర మహిళ చైర్మన్ కావ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

సౌదీలో బస్సు ప్రమాదం బాధాకరం: ఎమ్మెల్యే

అల్లాపూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మక్కాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాదీలు చనిపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన హామీనిచ్చారు. ప్రమాదంలో మృతి చెందిన అల్లాపూర్ డివిజన్ పద్మావతినగర్‌కు చెందిన రహీమున్నీసా కుటుంబ సభ్యులను మంగళవారం కార్పొరేటర్ సబీహ బేగం, బీఆర్‌ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్‌లతో కలిసి ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, పద్మావతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జావీదుద్దీన్, మల్లికార్జున్, సలీం, మోయిన్, మహ్మద్‌నూర్ ఖాన్, షేక్ ఇస్మాయిల్, చాంద్, నిజాం కమల్, అబ్దుల్ హమీద్, యోగిరాజ్, పర్వీన్ సుల్తానా, నజ్మా పాల్గొన్నారు.



రహీమున్నీసా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కృష్ణారావు

కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పీఆర్ నాయుడు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కేపీహెచ్‌బీకి చెందిన పీఆర్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్ నాయుడు మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు బాలాజీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీముద్దీన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నియామక పత్రం అందుకుంటున్న పీఆర్‌నాయుడు

అత్తింటి వేధింపులతో గృహిణి ఆత్మహత్య

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): అత్తింటి వేధింపులతో గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ హబీబ్‌బుల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన సౌజన్య(27)కు పెద్దపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కిరణ్‌తో రెండేళ్ల క్రితం వివాహమైంది. వారు ప్రస్తుతం నగరంలో ఉంటున్నారు. పెళ్లికి ముందు సౌజన్య ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదని చెప్పారని, అయితే భర్త, అత్త ఇప్పుడు బలవంతంగా ఉద్యోగం చేయిస్తుండడంతో పాటు రెండు నెలలుగా పిల్లలు పుట్టడం లేదని మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. ఈ నెల 17న సౌజన్య తన తల్లితో అత్తింటి వేధింపుల గురించి చెప్పింది. కాసేపటి తర్వాత తల్లి మళ్లీ ఫోన్ చేయగా స్పందించలేదు. భర్త కిరణ్ ఫోన్ చేసి సౌజన్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని చెప్పాడు. తన కుమార్తె మృతికి కారణమైన భర్త, అతని తల్లిపై చర్యలు తీసుకోవాలని సౌజన్య తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

● వేంకటేశ్వరాలయంలో కార్తీక శోభ



కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం ఆలయంలో అలంకరించిన కార్తీక దీపాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

- కూకట్‌పల్లి, (ఆంధ్రజ్యోతి)

● నారా లోకేష్‌ను కలిసిన రవికుమార్



ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కొడాలి రవికుమార్ మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టీడీపీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని లోకేశ్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. తెలంగాణాలో టీడీపీ ఓటు బ్యాంకు పటిష్ఠంగా ఉందని, త్వరలో జరగనున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో పోటీకి కార్యచరణ రూపొందించాలని ఆయనను రవికుమార్ కోరారు.

- హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

కబరస్థాన్‌కు స్థలం కేటాయించడంపై హర్షం

అల్లాపూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్, యూసూఫ్‌నగర్‌లోని కబరస్థాన్ కొరకు స్థలాన్ని కేటాయించడంపై సదరు కాలనీలలోని పలువురు ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు తినిపించుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. కబరస్థాన్‌కు స్థలం కేటాయించాలంటూ తాము కృషి చేశామని, నేడు అది ఫలించినందుకు సంతోషంగా ఉందని సంఘం ప్రతినిధి మహ్మద్ మన్సూర్ తెలిపారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి

డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం

పేట్‌బషీరాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కొంపల్లి పురపాలక సంఘం కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా కొంపల్లి లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆయన మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదక ద్యవాల క్రయ, విక్రయాలు చేస్తున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్, డీఈ తిరుపతి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిజాంపేట, దుండిగల్ మున్సిపల్ ఆఫీసుల్లో..

దుండిగల్/నిజాంపేట: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సాబేరు అలీ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను సిబ్బందికి వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం తమ వంతు కృషి చేస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే, దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరనాయక్ మున్సిపల్ సిబ్బందితో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.

అభివృద్ధి పథంలో నియోజకవర్గం: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

గాజులరామారం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని ఎయిరోనగర్‌లో మంగళవారం ఆయన స్థానికులతో కలిసి పర్యటించారు. అంతర్గత రోడ్డు, పార్కులను అభివృద్ధి చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా గత 12 ఏళ్ల నుంచి కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గంలోని ప్రతికాలనీ, బస్తీని అభివృద్ధి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్నా.. తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రానున్న రోజుల్లో ఎయిరోనగర్‌ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, అంజన్‌గౌడ్, విజయ్‌రామిరెడ్డి, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్‌బేగ్, కస్తూరి బాల్‌రాజ్, సంక్షేమసంఘం సభ్యులు రాజగోపాల్, సాయిప్రసాద్, ఉమరాన్, సుబ్బు, ఏసీఎస్ రాజు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయాన్ని సందర్శించిన విద్యారణ్య భారతి స్వామిజీ



స్వామిజీకి స్వాగతం పలికిన మదన్‌గౌడ్

షాపూర్‌నగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామిజీ సూరారం శివా హిల్‌లోని ఉమామహేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ నేతృత్వంలో పూజలు, హోమం నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

● యువతకు పోలీసు అధికారుల సూచన



మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ తేజావత్ రామ్‌దాస్‌నాయక్

నిజాంపేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పలువురు పోలీసు అధికారులు సూచించారు. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో గంజాయి, బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించే నిర్ణయంతో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ నాయక్‌ల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశానికి ప్రత్యేక అతిథులుగా ఐపీఎస్ అధికారి రామ్‌రెడ్డినాయక్, అడిషనల్ డీసీపీ తేజావత్ రామ్‌దాస్‌నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్, జాతీయ సాంస్కృతిక సేన నేత డాక్టర్ ఎస్సీ నాయక్, బాచుపల్లి సీఐ సతీష్‌కుమార్, దళిత రత్న అవార్డు గ్రహీత మేకల నగేష్ హాజరయ్యారు. సదస్సు నుద్దేశించి రామ్‌రెడ్డి నాయక్ మాట్లాడుతూ, యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాస్ నాయక్ మాట్లాడుతూ, ఎవరైనా గుట్టుగా గంజాయి విక్రయిస్తుంటే వెంటనే 1933 నెంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ మాట్లాడుతూ, యువత చెడి పోవడానికి వారి తల్లిదండ్రులు, వారి చుట్టూ ఉన్న సమాజం కూడా కారణమవుతున్నదని అన్నారు. బాచుపల్లి సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి, డ్రగ్స్, మత్తు పానీయాలు సేవించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే జైలుకు పంపిస్తామన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవినాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్‌నాయక్, అమృతయ్య, గంగాధర్, వడ్డేర సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దేవి, కాలనీ వాసులు, బంజార నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వేంకటేశ్వరాలయంలో కార్తీక శోభ

కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం ఆలయంలో అలంకరించిన కార్తీక దీపాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

- (కూకట్‌పల్లి, ఆంధ్రజ్యోతి)

అత్తింటి వేధింపులతో గృహిణి ఆత్మహత్య

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): అత్తింటి వేధింపులతో గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ హబీబ్‌బుల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన సౌజన్య(27)కు పెద్దపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కిరణ్‌తో రెండేళ్ల క్రితం వివాహమైంది. వారు ప్రస్తుతం నగరంలో ఉంటున్నారు. పెళ్లికి ముందు సౌజన్య ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదని చెప్పారని, అయితే భర్త, అత్త ఇప్పుడు బలవంతంగా ఉద్యోగం చేయిస్తుండడంతో పాటు రెండు నెలలుగా పిల్లలు పుట్టడం లేదని మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. ఈ నెల 17న సౌజన్య తన తల్లితో అత్తింటి వేధింపుల గురించి చెప్పింది. కాసేపటి తర్వాత తల్లి మళ్లీ ఫోన్ చేయగా స్పందించలేదు. భర్త కిరణ్ ఫోన్ చేసి సౌజన్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని చెప్పాడు. తన కుమార్తె మృతికి కారణమైన భర్త, అతని తల్లిపై చర్యలు తీసుకోవాలని సౌజన్య తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.



ట్రస్మా నూతన కమిటీ సభ్యులు

మేడ్చల్ జిల్లా ట్రస్మా నూతన కమిటీ ఎన్నిక

షాపూర్‌నగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వారినుంచి ప్రభుత్వం రక్షణ కల్పించాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి అన్నారు. మంగళవారం సూరారం వీఐపీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో మేడ్చల్ జిల్లా ట్రస్మా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి, గడ్డమీది బాలరాజు, ఆంజనేయులు, శ్రీనివాస్, సోమశేఖర్, వరలక్ష్మి, అశోక్‌రెడ్డి, జోసెఫ్, తాజుద్దీన్, స్వరూపారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా నరసింహ, ఉపేందర్, సహాయక కార్యదర్శులుగా వీరన్న, మన్మోహన్ రావు, సాయిగణేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో వరంగల్ జిల్లాలో పీడీఎస్‌యూ నాయకులు పాఠశాల యాజమాన్యంపై భౌతిక దాడికి దిగడం దురదృష్టకరమన్నారు. కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీల అనుబంధ సంఘాల నాయకులు నిత్యం పాఠశాలల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పారిశుధ్య సిబ్బందిని నియమించాలి

దుండిగల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మల్లంపేట గ్రామంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బందిని నియమించాలని గ్రామానికి చెందిన ఎంబరి ఆంజనేయులు, శామీర్‌పేట హన్మంతరావు, కొంగల నరహరి. రాఘవేంద్రగౌడ్ తదితరులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం దుండిగల్ మున్సిపల్ కార్యాలయం మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో రోజురోజుకూ జనాభా పెరుగుతోందని, పారిశుధ్య సిబ్బంది తక్కువగా ఉండటంతో గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోతోందన్నారు.



ద్విచక్ర వాహనదారుడి వివరాలు తెలుసుకుంటున్న ఏసీపీ బాలగంగిరెడ్డి

పేట్‌బషీరాబాద్ పరిధిలో వాహన తనిఖీలు

పేట్‌బషీరాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : విజబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా జీడిమెట్ల మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో, షైసమ్మగూడ డీఆర్ఎస్ స్కూల్ ప్రాంతాల్లో పేట్‌బషీరాబాద్ ఏసీపీ బాలగంగి రెడ్డి, సీఐ విజయ్‌వర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. సుమారు 2 గంటల పాటు ఈ ప్రాంతంలో వచ్చి, పోయే వాహనాలను తనిఖీలు చేశారు. అనుమానాస్పందంగా ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న నలుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐలు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి: ఎస్ఐ



ఆన్‌లైన్‌లో పెండింగ్ చలాన్లను చూస్తున్న ఎస్ఐ కాంతారావు

పేట్‌బషీరాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందని మేడ్చల్ ట్రాఫిక్ ఎస్ఐ కాంతారావు అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని సుచిత్ర సర్కిల్‌లో ప్రతి రోజూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణం అధిక లోడ్‌తో పాటు హెల్మెంట్ ధరించని వాహనదారులను ఆపి వారికి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు. చల్లాను విధించడంతో పాత చలాన్లు పెండింగ్ ఉంటే ఆన్‌లైన్‌లో వెంటనే చెల్లించాలని వాహనదారులకు సూచిస్తున్నారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌ను వెంట ఉంచుకోవాలని వాహనదారులకు చెప్తున్నారు.

నిజాంపేటలో రోడ్డు ఆక్రమణల తొలగింపు

నిజాంపేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని గోకరాజు రంగరాజు కళాశాల ఎక్స్ రోడ్డు నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం తొలగించారు. రోడ్డు ఆక్రమణల వల్ల రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోందని, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని ఆక్రమణలను తొలగించామని ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ తెలిపారు. ఇకపై రోడ్డును ఆక్రమించి వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేస్తే, కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు తాము తీసుకొనే చర్యలకు ప్రజలంతా సహకరించాలని సీఐ కోరారు. ఇలా ఉండగా, రోడ్లపై ఏర్పడిన గుంతలను పోలీసులు ఎక్స్‌కవేటర్ సహాయంతో మట్టి వేసి పూడ్చి వేయించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, నవంబర్ 18(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ మహేశ్వరరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఫతేనగర్‌కు చెందిన శ్యాంకుమార్ మండల్ (35) గిర్మాపూర్‌లోని బిజినెస్ ప్రెస్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య పింకి, ఒక పాప ఉన్నారు. శ్యాంకుమార్ మండల్ ఈనెల 17వ తేదీ సాయంత్రం విధులు ముగించుకొని గుండ్లపోచంపల్లి నుంచి కొంపల్లి మీదుగా ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తూ చాయా కేఫ్ బంక్ సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న జేసీబీని ఢీకొన్నాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా కార్తీక మాస పూజలు

ఖైల్‌కాలనీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం, మాసశివరాత్రి సందర్భంగా మంగళవారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలోని అన్ని అంతరాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. శ్రీనివాసుడికి సుప్రభాత సేవ, విశేష అభిషేకాలు, తులసి అర్చనలు చేపట్టారు. యోగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంపై శివమూర్తుల ఉత్సవాలను ఏర్పాటు చేసి మహామృత్యుంజయ హోమం నిర్వహించారు.

లక్ష దీపోత్సవం..

కార్తీకమాసం సందర్భంగా భెల్ టౌన్‌షిప్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయంలో కార్తీక దామోదర పూజలు, లక్ష దీపోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా దీపాల వెలుగులతో మెరిసిపోయింది. పెద్దమ్మతల్లికి విశేష పూజలు చేశారు.



దుర్గాసప్తశతి పారాయణంలో పాల్గొన్న భక్తులు

కొనసాగుతున్న సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

ఖైల్‌కాలనీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని సత్యసాయి మందిరంలో సత్యసాయి శతజయంతి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మంగళవారం ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, వేదపారాయణం నిర్వహించారు. వందలాది మంది మహిళలచే దుర్గా సప్తశతి పారాయణం జరిపించారు. మధ్యాహ్నం ఆలయ నిర్వాహకులు పేదలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు.



కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

కాలనీకి తాగునీటి పైపులైను వేయండి

హైదర్‌నగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ మహంకాళినగర్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను కలిసి కాలనీకి మంజీరా పైపులైను వేయాలని కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమస్యను ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లి తాగునీటి పైపులైను ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానికులు పోశెట్టిగౌడ్, ప్రకాష్, సాయిలు, మన్యం, ప్రేమ్, మదన్, నారాయణ, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

ఖైల్‌కాలనీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో 6వ ప్లాట్‌ఫాం వద్ద గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. చందానగర్ పోలీస్‌స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ ప్లాట్‌ఫాం వద్ద సుమారు 80 ఏళ్ల వయసున్న వృద్ధుడు మృతి చెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మృతుడు కొంత కాలంగా ఫ్లైఓవర్ ప్రాంగణంలో భిక్షాటన చేసుకుంటున్నట్లు స్థానికులు చెప్పారు. అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని భావిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్‌పటేల్



బాక్స్‌డ్రైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్‌తులీప్ కాలనీలో రూ.35లక్షలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ.1650 కోట్లు మంజూరు చేశారన్నారు. సీఎం, మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుపుతున్నామన్నారు.

బాక్స్‌డ్రైన్ పనులు ప్రారంభం..

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డిలో రూ.40లక్షల వ్యయంతో చేపట్టబోయే ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పనులు నాణ్యత ప్రమాణాలతో గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

గౌలిదొడ్డిలో..

మియాపూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గౌలిదొడ్డిలో హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ నుంచి జయభేరి సహస్ర వరకు రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న వరద నీటి కాల్వ పనులకు ఎమ్మెల్యే గాంధీ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

తుమ్మిడికుంట వద్ద మానవహారం..

హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ నేపథ్యంలో మంగళవారం ఖానామెట్‌లోని తుమ్మిడికుంట చెరువు వద్ద నిర్వహించిన మానవహారంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. చెరువులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, నియోజకవర్గం పరిధిలోని 64 చెరువులను సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

నారా లోకేశ్‌ను కలిసిన కొడాలి రవికుమార్



నారా లోకేశ్‌తో రవికుమార్

హైదర్‌నగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కొడాలి రవికుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టీడీపీ అధ్యక్ష ఎన్నిక చేపట్టాలని, పార్టీ కార్యవర్గం ఏర్పాటు చేయాలని లోకేష్‌ను కోరినట్లు రవికుమార్ చెప్పారు. తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకు పటిష్ఠంగా ఉందని, త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీకి కార్యాచరణ రూపొందించాలని లోకేశ్‌ను కోరానన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గచ్చిబౌలి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అరుణోదయ కాలనీలో జాయ్ అనాథ‌శ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి కోటేశ్వరరావు ప్రారంభించారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం కాలనీలోని పేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. జాయ్ ఫౌండేషన్‌లో క్రియాశీలకంగా పనిచేస్తున్న నరేష్ అనే అనాథ గత ఏడాది క్యాన్సర్‌తో మృతిచెందాడని, ఆయన జ్ఞాపకార్థం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు పేదలకు నిత్యావసరాలు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అత్తింటి వేధింపులతో గృహిణి ఆత్మహత్య

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): భర్త, అత్త వేధింపులతో గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ హబీబ్‌బుల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన సౌజన్య(27), పెద్దపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బొగ కిరణ్‌కు రెండేళ్ల క్రితం వివాహం కాగా నగరంలో ఉంటున్నారు. పెళ్లికి ముందు సౌజన్య ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదని చెప్పారని, అయితే భర్త, అత్త ఇప్పుడు బలవంతంగా ఉద్యోగం చేయిస్తుండటంతో పాటు గత రెండు నెలలుగా పిల్లలు పుట్టడం లేదని మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. ఈ నెల 17న సౌజన్య తన తల్లితో అత్తింటి వేధింపుల గురించి చెప్పింది. కాసేపటి తర్వాత తల్లి మళ్లీ ఫోన్ చేయగా స్పందించలేదు. భర్త కిరణ్ ఫోన్ చేసి సౌజన్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని చెప్పాడు. తన కుమార్తె మృతికి కారణమైన భర్త, అతడి తల్లిపై చర్యలు తీసుకోవాలని సౌజన్య తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన గుర్తుతెలియని వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12న గచ్చిబౌలి ఓఆర్‌ఆర్ హెచ్‌జీసీఎల్ సమీపంలో వాహనం ఢీకొనడంతో సుమారు 45 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు గాయపడిన వ్యక్తిని ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



భరణీధర్ రాజాను సన్మానించిన కార్మిక సంఘం అధ్యక్షుడు కృష్ణంరాజు

పరిశ్రమ అభివృద్ధికి సంఘటితంగా కృషి చేయాలి

ఖైల్‌కాలనీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మహారత్న సంస్థగా ఎదిగిన బీహెచ్ఈఎల్ పరిశ్రమ అభివృద్ధికి కార్మికులు, ఉద్యోగులు సంఘటితంగా కృషి చేయాలని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.భరణీధర్ రాజా కోరారు. ఈ నెల 24న ఆయన ఉద్యోగ విరమణ నేపథ్యంలో అధికార కార్మిక సంఘం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్‌డీవీ కృష్ణంరాజు ఆధ్వర్యంలో మంగళవారం కార్మిక సంఘం కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భరణీధర్ రాజా మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ అనంతరం పరిశ్రమ అభివృద్ధి, ఎదుగుదలకు తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు.

ఆలయంలో పూజలు..

బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.భరణీధర్ రాజా బీహెచ్ఈఎల్ పెదమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జె.ఉమామహేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు మాధవరావు, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి విశ్వనాథం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



పాఠశాలకు బీరువా, సౌండ్‌సిస్టం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం, సాయిబాబా

పాఠశాలకు బీరువా అందజేత

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): శక్తినగర్‌లోని ప్రాథమిక పాఠశాలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా బీరువా, సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా పాఠశాల సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ ఠాకూర్ ప్రదీప్‌సింగ్, ఎస్.లక్ష్మీరత్నాకరమణి, సీనియర్ నాయకుడు రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.